నాడు గ్రామాల నిర్మాణం కోసం పోడు నరికాం...

నేడు పర్యావరణాన్ని కాపాడడం కోసం చెట్లు పెంచుదాం
సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొండలరావు

విశాలాంధ్ర-చింతపల్లి : నాడు గ్రామాల నిర్మాణం కోసం చెట్లను నరికిన మనమే.. నేడు మొక్కలను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించడంతోపాటు అడవులను సంరక్షించుకుని ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కృషి చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సేగ్గే కొండలరావు అన్నారు. ఆ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన్యంలో సిపిఐ పార్టీ బలోపేతానికి నాడు అనేక పోరాటాలు చేసి కొండపోడు నరికి గ్రామాల నిర్మాణానికి కృషి చేయడం జరిగిందన్నారు. నేడు మారిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మన్య ప్రాంతంలో పార్టీ బలోపేతంతో పాటు అటవీ సంపదను కాపాడుకుని వాటి ద్వారా ఆర్థికంగా నెలలుకునేందుకు మొక్కలు ఉన్న పెంచవలసిన ఆవశ్యకతను ఆయన ఈ సందర్భంగా వివరించారు. వృక్ష సంపద పెంపకం ద్వారా కాఫీలు, మిరియాలు సాగును మరింత ప్రోత్సహించవచ్చన్నారు. గిరిజనులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే అటవీ సంపదే ఆధారం అన్నారు. అనంతరం ఆ పార్టీ అంజలి శనివారం పంచాయితీ సర్పంచ్ పేట్ల రాజబాబు, ఎర్ర బొమ్మల ఎంపీటీసీ సభ్యుడు ఎస్ సత్తిబాబు లు మాట్లాడుతూ మన్య ప్రాంతంలో సిపిఐ పార్టీకి ఆదరణ తగ్గలేదన్నారు. గ్రామస్థాయి నుంచి కమిటీలు వేసుకొని పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులు, అభిమానులు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో బూర్జువా పార్టీలు అధికారంలో ఉన్నప్పటికీ మన్య ప్రాంతంలో అటు అంజలి శనివారం, ఇటు ఎర్రబొమ్మల పంచాయతీలలో సిపిఐ పార్టీ సర్పంచ్, ఎంపీటీసీలుగా ప్రజలు మమ్మల్ని ఆదరించి విజయాన్ని అందించారన్నారు. అధికారంలో ఏ పార్టీలు ఉన్నా వామపక్ష పార్టీగా సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇరువాడ. దేముడు, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు డి సతీష్, మండల సమితి సభ్యుడు జీ కామేశ్వరరావు, పి చిన్నారావు, జి చిన్నయ్య దొర, కే మల్లేశ్వరరావు, జి కుజ్జన్న, పి కామేశ్వరరావు, జి బాలన్న తదితరులు పాల్గొన్నారు.

మారుమూల గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించేందుకు కృషి

ఆర్టీసీ విజయనగరం రీజియన్ బోర్డ్ చైర్మన్‌గా దొన్నుదొర

విశాలాంధ్ర-అనంతగిరి : విజయనగరం ఆర్టీసీ రీజియన్‌లో మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని రీజియన్ బోర్డ్ చైర్మన్ ఎస్ దొన్నుదొర తెలిపారు. బుధవారం అనంతగిరి విచ్చేసిన చైర్మన్ కాశీపట్నం కొత్తమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆర్టీసీ రీజియన్ చైర్మన్ గా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన తర్వాత తొలిసారిగా స్వగ్రామానికి వస్తున్నానన్నారు. ఇందులో భాగంగా ముఖద్వారం వద్ద ఉన్న కాశీపట్నం కొత్తమ్మ తల్లి అమ్మవారు ను దర్శించుకున్నారు. ఈసందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం గిరిజన ప్రాంతంలో మారుమూల ప్రాంతాల్లో ముఖ్యంగా బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అలాగే ప్రస్తుతం ఆరు జిల్లాల ఆర్టీసీ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం గిరిజన ప్రాంతంలో ఆర్టీసీ కొరకు ఏవిధమైన సమస్య వచ్చినా తమకు నేరుగా తెలియపరిస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గిరిజన ప్రజలకు సేవ చేసేందుకు ముఖ్యమంత్రి ఈపదవి ఇచ్చినందున ప్రతిఒక్కరికి అందుబాటులో ఉంటు సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఆయనతో పాటు అరకులోయ సర్పంచ్ దాసుబాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-హుకుంపేట : అల్లూరి జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ బుధవారం మండలంలో సుడి గాలి పర్యటన చేసి పలు అంశాలపై సమీక్షించి పలు సూచనలు జారీ చేసారు. అండిబ పంచాయతీ పివిటిజి హేమ్లెట్ గ్రామం నక్కగొయ్యి సందర్శించగా గ్రామస్తులు ఆప్యాయంగా మంగల హారతులతో స్వాగతం పలికారు. అక్కడ పిఎం జన్మన్ కింద మంజూరైన గృహాలపై ఆరా తీసిన కలెక్టర్ ఇంకా పదిమం దికి గృహాలు అవసరమని గుర్తించారు. పిల్లలకు వివాహాలు జరిగినప్ప టికీ జాబ్ కార్డు విభజన జరగా నందున వెంటనే జాబ్ కార్డులు పొందాలని సూచించారు. గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని డిఇఇ రాజబాబును ఆదేశించారు. అండిబ నుండి ఎగువమోదపుట్టు గ్రామానికి ఆరు కిలో మీటర్ల రహదారి నిర్మాణానికి గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు తమకు పింఛన్లు అందటం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా కొంతమంది అధిక విద్యుత్ వినియోగం, భూములు మ్యుటేషన్ కాకపోవడంలాంటి సమస్యలున్నందున మంజూరు కాలేదని అధికారులు వివరించారు. కలెక్టర్ స్పందిస్తూ ఆయా ఫిర్యాదులను పూర్తి స్థాయిలో విచారించి తదుపరి చర్య నిమిత్తం నివేదిక సమర్పించాలని అధికారు లను ఆదేశించారు. అనంతరం భీమవరం పంచాయతిలో విడివికె కేంద్రానికి చేరుకొని చీపుర్ల తయారీని పరిశీలించి వారి ఆదాయం గూర్చి ఆరా తీసారు. చీపుర్లకు ఒక బ్రాండ్ పెడితే మంచి ధర లభిస్తుందని, చేసే ప్రతి పనికి అదనపు విలువలు జోడించడం ద్వారా అధిక లబ్ది పొందవచ్చని, అవసరమైతే మార్కెట్ సదుపాయం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలతో కాసేపు ముచ్చటించారు. వారికీ పౌష్టికాహారం గూర్చి ఆట పాటల ద్వారా చదువు నేర్చుకోవటంగూర్చి, పరిశుభ్రత గూర్చి వివరించారు. అక్కడినుండి గుమ్మడిగుండువ పివిటిజీ గ్రామం చేరుకోగా గ్రామస్తులు రహదారి మంజూరుకు విజ్ఞప్తి చేసారు. పివిటిజీ గ్రామానికి పిఎం జన్మన్ కింద రహదారి మంజూరు చేయడం జరుగుతుందని హామీ ఇస్తూ 11 మండలాల పరిధిలో అలాంటి గ్రామాలను గుర్తించి నివేదిక అందజేయాలని ఏఈ ధృవకుమార్‌ను ఆదేశించారు.

మాష్టారి అవతారమెత్తిన కలెక్టర్ : పెదగరువు గిరిజన సంక్షేమ బాలిక ల వసతి గృహాన్ని సందర్శించి పాటశాల పరిసరాలు, మరుగుదొడ్లు పరిశీ లించారు. మరుగుదొడ్లలో సానిటరీ నేప్కిన్స్ పడివుండటాన్ని గుర్తించిన కలెక్టర్ అసంతృప్తి వ్యక్త పరుస్తూ వాటి డిస్పోజల్ కు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్కడ విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరీక్షించారు.ఈ సందర్బంగా మాష్టారి అవతారమె త్తిన కలెక్టర్ విద్యార్థులకు లెక్కలు నేర్పించి వారితో లెక్కలు చేయిం చారు. బూర్జ పంచాయతి పరిధిలోగల డోలీ గ్రామాలై కొండయ్యపాడు, పటకదౌడ గ్రామాలలో పర్యటించి గ్రామస్తులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులు వారి గ్రామాలకు మంజూరైన జీఎస్బి, మెటల్ రోడ్ల స్థానంలో బిటి రోడ్డు మంజూరు చేయాలని కోరగా సాధ్యాసాధ్యాలు పరిశీలించి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. బూర్జ నుండి సొంటారిపాడు మీదుగా దిగసల్తంగి గ్రామానికి ఆరు కిలో మీటర్ల అన్ ఫార్మ్ రహదారి నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు సమర్పిం చాలని ఆదేశించారు. ఈ పర్యటనలో తహసిల్దార్, ఎంపిడిఓ ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ ధృవకుమార్, పంచాయతీరాజ్ ఏఈ సంజీవరావు, ఐసిడిఎస్ సిడిపిఓ బాలచంద్రమణి దేవి సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

నీటి వాడకంపై అవగాహన

విశాలాంధ్ర-జిమాడుగుల : జల్ ఉత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం జి.మాడుగుల మండలం కేంద్రంలో మండల మహిళా సమాఖ్య భవనంలో 56 మంది మహిళా సమాఖ్య సభ్యులకు, గాంధీనగర్ కాలనీ జీటీడబ్ల్యూఏఎస్ బాలికలకు నీటి వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ పి.పుల్లయ్య, ఆనంద్ మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో నీటితో ముడిపడి ఉండుట వలన బంధం ఏర్పడిందని అందుకే దానిని లిలిజల్ బందన్‌లిలి అంటారని, నీటికి విలువ నిస్తూ, వృధాగా వాడకూడదు, నీటి దుర్వినియోగం చేయకుండా అరికట్టెల ప్రజలకు తెలుపవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. నీటిని నిల్వచేసుకోవాలని, పునర్ ఉపయోగం అయ్యేలా చెయ్యాలని తెలిపారు. అనంతరం నీటి నాణ్యత పరీక్షలు చేసి వాడకానికి అనుకూలంలో ఉందొ లేదో తెలియజేప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ పుల్లయ్య, ఆనంద్, ఎంఈఓ బాబురావు, ఏపీఓ ఆనంద్‌బాబు, ఆర్‌డబ్ల్యూయస్ జేఈ విజయ్‌కుమార్ సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు, ఎంఆర్‌సి సావిత్రి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి : ఈఓపీఆర్డీ

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ఉద్యోగులకు జిపిడిపి శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడతాయని స్థానిక ఈవోపిఆర్‌డి శ్రీనివాసరావు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన రెండు రోజుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మండలంలోని అన్ని పంచాయతీలకు చెందిన గ్రామాల అభివృద్ధి ప్రణాళికలపై నిర్వహించిన జిపిడిపి శిక్షణ తరగతులు ప్రజాప్రతినిధులు, అన్నిశాఖల ఉద్యోగులతోపాటు సచివాలయ సిబ్బందికి ఎంతగానో ఉపయోగకర మన్నారు. ఈ సందర్భంగా పంచాయతీలకు, మండలాలకు వచ్చే నిధులతో గ్రామాలలో ఏ విధమైన అభివృద్ధి పనులు చేపట్టాలనే విషయమై అవగాహన కల్పించారు. అదేవిధంగా అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, వైస్ ఎంపీపీలు గోపి నాయక శారద, సాగిన వెంగళరావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు దురియ పుష్పలత, వివిధ పంచాయతీల సర్పంచ్లు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇంకెన్నాళ్లు ఈ డోలీ మోతలు

విశాలాంధ్ర-అనంతగిరి : గుమ్మ పంచాయతీ కరిగోడ గ్రామా రోగులకు డోలి కష్టాలు తప్పడం లేదు నెల రోజులు వ్యాధిలోనే ఇద్దరు గర్భిణీ స్త్రీలు డోలి సహాయంతో వైద్య సేవల కోసం వెళ్లవలసి వచ్చింది. ఇది ఇలా ఉన్నప్పటికీ గత వారం క్రితం అనారోగ్య సమస్యతో బాధపడుతున్న ఎస్. లచ్చన్నకు డోలి సహాయంతో కొండ కోనల నడుము నుండి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందిన ఘటన మరువక ముందే బద్నాయిని. కుమారి అనే గిరిజనుడు వాంతులు విరోచనాలు కాళ్ల చేతులు ఉబ్బసంతో బాధపడుతుండగా బుధవారం కుటుంబ సభ్యులు గ్రామం నుండి ఎత్తయిన కొండ కోనల అటవీ మార్గం మధ్య సుమారు 6 కిలోమీటర్లు డోలి సహాయంతో నిమ్మ ఊట గ్రామంలో తరలించి అక్కడ నుండి ప్రైవేటు ఆటో లో ఎస్. కోట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. దీనికి ముఖ్య కారణం సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతోనే రోగులకు ఈ కష్టాలు రోజు రోజుకు ఎదురవుతున్నాయి గ్రామానికి కనీస వైద్య సిబ్బంది సందర్శించిన దాఖలు లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు.

104 సిబ్బంది న్యాయమైన సమస్యలను తీర్చాలి

విశాలాంధ్ర-పెదబయలు : రాష్ట్రవ్యాప్తంగా 104 సిబ్బంది న్యాయమైన సమస్యలను తీర్చాలని చెప్పి ఈనెల 1వ తేదీ నుంచి 14వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరసనలో భాగంగా బుధవారం ఆయా మండలాల్లో గల అంబేద్కర్ విగ్రహానికి 104 సిబ్బంది వినతిపత్రాన్ని అందజేశారు. ఈమేరకు పెదబయలు మండల కేంద్రంలో అల్లూరి జిల్లా 104 యూనియన్ అధ్యక్షులు చిట్టపులి సూర్యనారాయణ, సిబ్బంది అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 16 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజల ఆరోగ్యం పట్ల నిరంతరం శ్రద్ధ వహిస్తూ ప్రజారోగ్యమే తమ తమ శ్రేయస్సు అని బాధ్యతతో అహర్నిశలు ప్రజలకు సేవలు అందిస్తున్న 104 సిబ్బందిపై ప్రభుత్వాల చూస్తున్న చిన్న చూపు తగదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కేవలం 2300 మంది ఉద్యోగులు మాత్రమే ఉన్న తమకు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన సమస్యలను నెరవేర్చాలని కోరారు.

అక్రమ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి గ్రామ శివారు బుధవారం బగ్గ వెంకటరమణ అనే వ్యక్తి వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 450 కేజీల పిడీఎస్ బియ్యాన్ని ఆర్ఐ చెల్లయమ్మ తమ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు, తహసీల్దార్ అల్లు సత్యనారాయణ అతనిపై కేసు నమోదుచేసి బియ్యం స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్వో సూర్యకాంతం పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల ఓటర్ల జాబితా సిద్ధం

విశాలాంధ్ర-జీకే విధి : సాగునీటి సంఘాల ఎన్నికకు ఓటర్ల జాబితా సిద్ధం చేశామని మండల తహసిల్దార్ రామకృష్ణ తెలపారు. మండలంలో గుమ్మరేవులు, చెక్కలమర్రి సాగునీటి సంఘాల ఎన్నిక కోసం 62 మందితో కూడిన ఓటర్లు జాబితాను ఎన్నిక నిర్వహణ కోసం సిద్ధం చేసి జాబితాను కార్యాలయంలో తాసిల్దార్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తాసిల్దార్ సుమంతి సత్యనారాయణ, వీఆర్వోలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పల్లె పండుగ పనులన్నీ ప్రారంభం కావాల్సిందే

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
ఇంజినీర్లను హెచ్చరించిన కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం : పల్లె పండుగ కార్యక్రమం కింద జిల్లాలో చేపట్టిన పనులన్నీ ప్రారంభం కావాల్సిందేనని కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేశారు. సంక్రాంతి నాటికి పనులు పూర్తికావాలని ప్రభుత్వం నిర్దేశించిందని, జిల్లాలో డిసెంబర్ నెలాఖరు నాటికి అన్ని పనులు పూర్తికావాలని కలెక్టర్ తేల్చిచెప్పారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపట్టిన 521 పనుల్లో 386 పనులు ఇంతవరకు ప్రారంభం కాకపోవడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. వచ్చే వారంలోగా పనులన్నీ ప్రారంభించి, వచ్చే నెలలోగా పూర్తికావాలన్నారు. పనుల ప్రగతిలో నిర్లక్ష్యం వహించిన కురుపాం, జియ్యమ్మవలస, పాచిపెంట, సాలూరు ఎఈఈలకు ఛార్జ్ మెమోలు జారీచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పల్లె పండుగ పనుల ప్రగతిపై ఈఈలు, డిఈఈలు, ఎఈఈలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో రహదారులు లేని గ్రామాలు చాలా ఉన్నాయని, పల్లె పండుగ కింద రోడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం వహించడం పట్ల కలెక్టర్ మండిపడ్డారు. గుత్తేదారులతో పనులు చేయించాల్సిన బాధ్యత సంబంధిత ఇంజినీరింగ్ అధికారులదేనని ఉద్బోదించారు. పనిచేయని కాంట్రాక్టర్లను తొలగించి, కొత్తవారికి అవకాశం ఇవ్వాలని, ప్రారంభం కాని చోట్ల తక్షణమే ప్రారంభించాలని చెప్పారు. రహదారులు, వంతెనలు, కల్వర్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ముందుగా పనులు పూర్తి చేసిన వారికి ముందుగా చెల్లింపులు జరుగుతాయని, కొత్త పనులు కూడా చేసుకునే అవకాశం ఉందని, కొత్త పనులకు అనుమతులు మంజూరు చేస్తామని కలెక్టర్ వివరించారు. రహదారి సౌకర్యం లేని 19 గిరిజన గ్రామాల్లో అంచనాలను రూపొందించి, తీర్మానం చేసుకొని తక్షణమే పనులు ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛ సుందర పార్వతీపురంలో పంచాయతీ రాజ్ శాఖ ఇంజినీర్లు వారి పరిధిలోని పారిశుద్ధ్యం, ఓడిఎఫ్, రహదారులు, కాలువలపై దృష్టి సారించాలన్నారు. మరుగుదొడ్లు లేని వారు కొత్తగా మరుగుదొడ్లను నిర్మించు కోవచ్చని, ఇందుకు రూ.15 వేలు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఓడిఎఫ్, గార్బేజ్ ఫ్రీ గ్రామాలు తయారు కావాలని, ఆ దిశగా ఇంజినీర్లు కృషి చేసి, గ్రామాల్లో మార్పును తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్, ఐటిడిఏల పరిధిలోని ఈఈలు, డిఈఈలు, ఎఈఈలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును వైద్యశాఖ రాష్ట్ర అదనపు సంచాలకులు పరిశీలన

విశాలాంధ్ర-సీతానగరం/బెలగాం : గ్రామీణ ఆరోగ్య కేంద్రాల (హెల్త్&వెల్నెస్ కేంద్రాలు) ద్వారా ఆరోగ్య కార్యక్రమాలు అమలుచేస్తున్న తీరును వైద్యశాఖ రాష్ట్ర అదనపు సంచాలకులు (ఎంసిహెచ్) డాక్టర్ కెవిఎన్ఎస్ అనిల్‌కుమార్ పరిశీలించారు. ఈమేరకు ఆయన తన వైద్య బృందంతో సీతానగరం మండలం మరిపివలస, కాసాపేట హెల్త్&వెల్నెస్ కేంద్రాలను మంగళ వారం ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో మందులు, డయాగ్నొస్టిక్స్ లభ్యత, వైద్య పరికరాల పనితీరు, నాణ్యత వలు ఆరోగ్య కార్యక్రమాల రికార్డులు, ప్రగతి నివేదికలు నిశితంగా పరిశీలించారు. టెలి మెడిసిన్ ద్వారా ఎంతమందికి వైద్యసేవలు అందించారు. హెచ్.డబ్లూసి పోర్టల్‌లో నివేదికల నమోదు, నెలవారీ జెఎఎస్, విహెచ్ఎస్ఎన్సి సమావేశాలు, ఎన్సిడి సర్వేలో ఎంతమంది దీర్ఘకాలిక రోగులను గుర్తించి పర్యవేక్షణ చేస్తున్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్, తాగునీటి స్వచ్ఛత పరీక్షల నిర్వహణ, ఎక్కడైనా కంటామినేషన్ గుర్తించడం జరిగిందా అలాగే డయేరియా, టైఫాయిడ్ ఏమైనా నమోదవు తున్నాయా, గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే నిర్వహణ, వెక్టార్ కంట్రోల్ హైజీన్ యాప్‌లో శానిటేషన్ ప్రక్రియ నమోదు వివరాలు, ఆరోగ్య కేంద్రంలో, బయట పరిశుభ్రత విధానం, ఆరోగ్య కార్యక్రమాల పోస్టర్స్ ప్రదర్శన, ఆరోగ్యశ్రీ చికిత్స పొంది డిస్చార్జ్ అయిన వారి వివరాలు, వారి పర్యవేక్షణ, గ్రామంలో ఉన్న గర్భిణీల వివరాలు, వారిలో రక్తహీనత, ఇతర హైరిస్క్‌గా గుర్తించినవి ఎంతమంది, గర్భిణీలకు వైద్య సేవలు, పౌష్టికాహారం అందుతున్న తీరు, పిల్లల్లో టీకాలు సకాలంలో పూర్తి చేస్తున్నారా, ఐరన్ ఫోలిక్ యాసిడ్ సిరప్స్, మాత్రలు లభ్యత, పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతీ వారం ఐరన్ మాత్రలు పంపిణీ విధానం తదితర కార్యక్రమాల అమలు తీరుపై ఆరాతీసి, సంబంధిత రికార్డులు తనిఖీ చేశారు. డయాగ్నొస్టిక్ పరీక్షలు చేయు పద్ధతులపై ఆరా తీసి అక్కడ స్వయంగా చేయించి గమనించారు. గ్రామీణుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు పనిచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు, స్టేట్ వైద్య బృందం డా. జి.ప్రహర్ష, డా.నాగేంద్ర, ఆర్.వెంకటేష్, వైద్యాధికారి డా.ఉషారాణి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

కంటి శస్త్ర చికిత్సలకు తరలింపు

విశాలాంధ్ర-కురుపాం : కలెక్టర్ మరియు అంధత్వ నివారణ సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు ఇటీవల కంటి వెలుగు నియోజకవర్గ సచివాలయంల పరిధిలో ఉన్న గ్రామాలలో నిర్వహించిన నేత్ర పరీక్షల్లో కేటరాక్ట్ (అంతర కుసుమం) టేరిజియం (కొయ్యకండ) లోపం ఉన్న వారిని బుధ వారం కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం నుండి పుష్పగిరి, జెమ్స్ హాస్పిటల్‌కు శస్త్ర చికిత్సలు తరలించామని జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వీరందరికీ ఉచిత రవాణా, వసతి, భోజనం, కళ్ళ జొళ్లు, మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్య క్రమంలో నేత్ర వైద్య అధికారి కృష్ణరావు, కంటి వైద్య సహాయకులు రమేష్, ఆరోగ్యమిత్రలు ఆషాకార్య కర్తలు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-మక్కువ : మక్కువ మండలంలోని లంకెన సాయి వయసు (21) మంగళవారం రాత్రి ప్రమాదానికి గురయ్యాడు. మక్కువ నుండి దుగ్గేరు రోడ్డులో జోడి గద్దలు సమీపాన మోటార్ వెహికల్ ప్రమాదం లో గాయపడినట్ల బంధువులకు తెలిసింది. వెంటనే అతనిని పార్వతీపురం ఆసుపత్రికి తరలించగా అక్కడనుండి మెరుగైన వైద్యం కోసం విజయనగరంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. సాయి బ్రెయిన్ డెడ్ అయినట్లు డాక్టర్స్ చెప్పినట్లు బంధువులు తెలిపారు. మృతునిది పాచిపెంట మండలం కొత్తవలస గ్రామం మక్కువ తమ బంధువుల వద్ద ఉంటున్నాడు. ఇదిలా ఉండగా సాయి మృతి చెందిన విషయంపై పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు

మనస్తాపంతో ఇరువురు ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-బెలగాం : వేర్వేరు ప్రాంతాల్లో ఉద్యోగం రాలేదని ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామానికి చెందిన బెల్లాన శ్రీనివాసరావు ఎంఎస్సి బిఈడి చదివాడు. ఉద్యోగ ప్రయత్నం చేసినప్పటికీ ఎటువంటి ఉద్యోగం రాకపోవడంతో మనస్తాపం చెంది ఇంట్లో ఉన్న ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబీకులు ఆటోలో జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. అలాగే జియ్యమ్మవలస మండలం చినకుదమ గ్రామానికి చెందిన టోంప జయ చంద్రబాబు బిటెక్ 4వ సంవత్సరం చదువుతున్నాడు. ఉద్యోగం రాలేదని మనస్తాపం చెంది ఫినాయిల్ తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబీకులు మోటార్ సైకిల్‌పై జిల్లా ఆసుపత్రికి తీసుకుని రాగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు ఎఎస్ఐ నిమ్మకాయల భాస్కరరావు తెలిపారు.

ప్రభుత్వ నిర్ణయంపై 'నిమ్మక' హర్షం

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : ప్రస్తుత కూటమి ప్రభుత్వం మారుమూల నియోజకవర్గం అయిన కురుపాంనకు మంచి గుర్తింపు ఇచ్చినందుకు కురుపాం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం వనజ గ్రామంలో అయన విలేకరులతో మాట్లాడుతూ కురుపాం నియోజకవర్గ శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరికి ప్రభుత్వ విప్ గా నియమించడం చాలా గర్వంగా ఉందన్నారు. ఇందుకుగాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కురుపాం నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. అలాగే ప్రభుత్వ విప్‌గా నియమితులైన ఎమ్మెల్యే తోయక జగదీశ్వరికి ఆయన అభినందనలు తెలియజేసారు.

ఇరిగేషన్ ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో నీటి సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-మక్కువ : మక్కువ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నీటి సంఘం ఎన్నికలు సంబంధించి పార్వతిపురం మన్యం కలెక్టర్ ఆదేశాలమేరకు సమావేశం ఏర్పాటు చేయబడును అని ఎంపీడీవో డిడి స్వరూప రాణి తెలిపారు. ఇరిగేషన్ ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో నీటి సంఘ ఎన్నికలకు నియమించ బడిన, ఈవో, ఏఈఓ మరియు పిఓ ఏపీఓలకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-కురుపాం : సైబర్ నేరాలు, మహిళా భద్రతలపై విద్యార్థులకు, యువత అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎస్సై పి.నారాయణరావు సూచించారు.బుధవారం స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళా భద్రత, ఇతరత్రా నేరాలపట్ల అవగాహన కల్పించారు. డ్రగ్స్, గంజాయి, మద్యం తదితర మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉన్నప్పుడే ఉన్నతస్థాయికి చేరుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు గిరిజన విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-సీతంపేట/కొయ్యూరు : ఐటిడిఏ పరిధిలోగల పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పెద్దమడి బాలికల గురుకుల పాఠశాల నుండి ఎం.కృపాసింధు ట్రిపుల్ జంప్ మరియు లాంగ్ జంప్ విభాగంలో, పూతికవలస ఆశ్రమ పాఠశాల నుండి ఎస్.నైమిష షాట్ ఫుట్ విభాగంలో, సీతంపేట బాలికల ఆశ్రమ పాఠశాల నుండి ఎస్.సమిత ట్రిపుల్ జంప్ విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని సీతంపేట ఐటిడిఏ పివో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఒక్కొక్కరికి 2000 వేల రూపాయలు విలువచేసే షూస్‌ను పీవో అందించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లో త్వరలో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో కూడా బాగా రాణించి మన రాష్ట్రానికి, సీతంపేట ఐటీడీఏకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఇంచార్జ్ జాకబ్ దయానందం, ఇతర పిఈటిలు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు ఆడపిల్లల అభ్యున్నతికి అవరోధం కలిగిస్తాయి

స్ఫూర్తి మహిళా మండలి అధ్యక్షురాలు బలగరాధ



విశాలాంధ్ర-సాలూరు : బాల్య వివాహాలు ఆడపిల్లల అభ్యున్నతికి అవరోధకంగా నిలుస్తాయని, కావున బాల్య వివాహాలకు స్వస్తి చెప్పాలని స్ఫూర్తి మహిళా మండలి అధ్యక్షురాలు బలగ రాధ అన్నారు. బుధవారం ఉదయం మండలంలోని తోణాం పంచాయతీ డిప్పలపాడు గ్రామంలో గిరిజన మహిళలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి, బాల్య వివాహాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలకు యుక్త వయస్సు రాకముందు వివాహం చేయడం నేరమన్నారు. అంతేకాకుండా పెళ్లి ఈడు రాక ముందు పెండ్లి చేస్తే వారి ఆరోగ్యం క్షీణించి అనేక దుష్పలితాలు కలుగుతాయన్నారు. ముఖ్యంగా చిన్న వయస్సులో వివాహం చెయ్యటంతో పిల్లలను కనేటప్పుడు గర్భ సంచి పరి పక్వత చెందక, పుట్టే పిల్లలు పలు సమస్యలతో పుడతారన్నారు. ప్రధానంగా బరువు తక్కువగా పుట్టడంతో బిడ్డను కాపాడుకునేందుకు ఎన్నో ఇబ్బందులు పడాలన్నారు. కావున ఆడ పిల్లలను బాగా చదివించి వారి భవిష్యత్తుకు మంచి పునాదులు వేసాక పెళ్ళిళ్ళు చెయ్యాలన్నారు. మనమంతా కలిసి కట్టుగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దామని, చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పిద్దామన్నారు. ఈ విషయంలో మహిళలు చైతన్యం కావలసి ఉందన్నారు. కార్యక్రమంలో పై గ్రామానికి చెందిన మహిళా మండలి అధ్యక్ష, కార్యదర్శులు తవిటమ్మ, సీత తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరైన తక్షణమే పనులు ప్రారంభం

జిల్లా మాతా, శిశు సంక్షేమ అధికారి ఎంఎన్ రాణి

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం మండలంలో అంగన్వాడీ కేంద్రాల మరమ్మతులు, అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తిచేసేందుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరైన తక్షణమే పనులు ప్రారంభిస్తామని జిల్లా మాతా, శిశు సంక్షేమ అధికారి ఎంఎన్ రాణి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన జారీచేశారు. అంగన్వాడీ పనులను చేపట్టేందుకు తగినంత నిధుల మంజూరు కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు సమర్పించినట్లు చెప్పారు.ప్రభుత్వం నుండి నిధులు మంజూరైన తక్షణమే పనులను ప్రారంభిస్తామని ఆమె ఆ ప్రకటనలో వివరించారు.

గ్రామాల్లో ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ సర్వే

భూ రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ అప్పన్న

విశాలాంధ్ర-కొయ్యూరు : మండలంలో ఎంపిక చేసిన 25 గ్రామాల్లో ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ సర్వే నిర్వహించడం జరుగుతుందని భూ రీసర్వే డిప్యూటీ తాసిల్దార్ అప్పన్న అన్నారు. బుధవారం అంతడ పంచాయతీ ఎద్దు మామిడి సింగ ధార, నల్గొండ పంచాయతీ కొప్పుకొండ, బంగారంపేట పంచాయతీ పరదేశిపాకుల గ్రామాల్లో భూరీ సర్వే నిర్వహించడం జరిగిందని డిప్యూటీ తాసిల్దార్ అప్పన్న తెలిపారు. ఈ రీ సర్వే ఈ నెల 12 నుండి డిసెంబర్ 11 వరకు నిర్వహిస్తామన్నారు. మొదటి విడతగా మండలంలో 23 గ్రామాల్లో రీ సర్వే జరిగిందని, మరో 25 గ్రామాలను ఎంపిక చేసి వీ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మూర్తి రైతులు పాల్గొన్నారు.

అటవీశాఖ రేంజ్ అధికారి మెరుపు దాడులు

రోజ్ వుడ్ టేకు గన్నర కలప స్వాధీనం

విశాలాంధ్ర-కొయ్యూరు : అక్రమంగా నిల్వ ఉంచిన విలువైన వివిధ రకాల కలప జాతుల దుంగలనుస్వాధీనం చేసుకున్నామని పెదవలస అటవీశాఖ రేంజ్ అధికారి శివరంజని తెలిపారు .బుధవారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ తమకు ముందస్తుగా అందిన సమాచారం మేరకు మంగళవారం, బుధవారం రెండు రోజులు పాటు ఆకస్మికంగా తమ సిబ్బందితో మెరుపుదాడులు నిర్వహించామన్నారు ఈ దాడుల్లో కాకరపాడు గ్రామంలో కొప్పుశెట్టి లోవరాజు ఇంటి వద్ద మంగళవారం 16 రోజ్ వుడ్ దుంగలు స్వాధీనం చేసుకున్నామని. అదేవిధంగా బుధవారం కూడా దాడులు నిర్వహించడంతో 19 రోజువుడ్ ఐదు టేకు 20 గన్నర దుంగలును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అయితే మంగళవారం స్వాధీనం చేసుకున్న 26 రోజ్ గుడ్డు దుంగలు 1,31,000 విలువ ఉంటుందని, బుధవారం స్వాధీనం చేసుకుతెలిపారు. మంగళవారం స్వాధీనం చేసుకున్న దుంగలు విలువ 16 వేల రూపాయలు ఉంటుందని ఆమె తెలిపారు స్వాధీనం చేసుకున్న కల్పను చింతపల్లి కలప డిపోకు తరలించి కేసును దర్యాప్తు చేస్తున్నామని అటవీ రేంజ్ అధికారి శివరంజని తెలిపారు. ఈ దాడుల్లో సెక్షన్ ఆఫీసర్ నూకరాజు గార్డ్ రమణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మృతి చెందిన అంగన్వాడీ కార్యకర్త కుటుంబానికి నగదు అందజేత

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి కె విజయ కుమారి

విశాలాంధ్ర-కొయ్యూరు : మండలంలో మటం భీమవరం పంచాయతీ వాలు గూడెం గ్రామానికి చెందిన మినీ అంగన్వాడీ కార్యకర్త కొయ్యూరు మీటింగ్‌కు వచ్చి తిరిగి వెళుతున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఆకుటుంబాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి కె.విజయకుమారి పరామర్శించి మానవతా దృక్పథంతో కొంత నగదు అందించారు. బుధవారం వాలుగూడు గ్రామంలో కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి మృతిచెందిన అంగన్వాడీ కార్యకర్తకు రావలసిన బీమా నగదు కోసం కావలసిన డాక్యుమెంటులను తీసుకున్నామని తెలిపారు. అనంతరం మటం భీమవరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. అక్కడే ఉన్న ఇద్దరు గర్భవతులకు సీమంతం నిర్వహించి టిహెచ్ఆర్ ఇచ్చారు. అనంతరం చీడికోట, పోతవరం గ్రామాలను సందర్శించి గ్రామంలోఉన్న ముగ్గురు గర్భవతులు కూడా సీమంతాలు నిర్వహించి టేక్ హెూమ్ బియ్యం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా ఐసిడిఎస్ పిఓ విజయ్ కుమారి మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే చెడు అనర్థాల గురించి గ్రామస్తులకు వివరించారు. గంజాయి పండించడం, రవాణా చేయడం నేరమని అని తెలిపారు.అలాగే బాల్యవివాహాల చేయడం చట్టరీత్య నేరమని అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి అయినప్పుడే వివాహాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సెక్టార్ లీడర్లు అచ్చియమ్మ పూర్ణ చిన్న తల్లి సూపర్వైజర్లు మహాలక్ష్మి కొండమ్మ సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల్లో న్యుమోనియా నియంత్రణకు సాన్స్ (ఎస్ఎఎఎన్ఎస్) కార్యక్రమం

విశాలాంధ్ర-బెలగాం : పిల్లల్లో న్యుమోనియా లక్షణాలను గుర్తించి, నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. విజయపార్వతి సూచించారు. శ్వాస సంబంధిత సమస్యలను పిల్లల్లో గుర్తించే సర్వేకు సంబంధించిన సాన్స్ (ఎస్ఎఎఎన్ఎస్) కార్యక్రమాన్ని డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా ఆరోగ్య కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డా. విజయపార్వతి మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లల్లో సంభవించే ప్రాణాంతకమైన వ్యాధుల్లో న్యుమోనియా తీవ్రమైనదనీ, వ్యాధి లక్షణాల ద్వారా సులభంగా గుర్తించవచ్చని పేర్కొన్నారు. పిల్లల్లో న్యుమోనియా తదితర శ్వాస సంబంధిత సమస్యలు నియంత్రణకు వైద్యారోగ్య శాఖ శాన్స్ ప్రోగ్రాం ప్రవేశ పెట్టారని, ఇప్పటి నుండి వచ్చే ఫిబ్రవరి నెలాఖరు వరకు కొనసాగుతుందని, వైద్య సిబ్బంది సర్వే చేసి న్యుమోనియా లక్షణాలున్న పిల్లలను సత్వరమే గుర్తించి తగు చికిత్స అందజేయాలన్నారు. వ్యాధి లక్షణాలైన జలుబు, దగ్గు అధికంగా ఉండటం, శ్వాస త్వరత్వరగా తీసుకోవడం, శ్వాస తీసుకునే సమయంలో పక్కటెముకలు కదలడం,అధిక జ్వరం, ఏమీ తినకపోవడం, త్రాగకపోవడం, అధిక నిద్రమత్తు ఉండటం ద్వారా గుర్తించాలని అన్నారు. వాతావరణ మార్పులు, వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉండటం, పోషకాహారం సరిగా తీసుకోకపోవడం, పొగ దగ్గర ఎక్కువ సేపు ఉండటం ద్వారా వ్యాధి తీవ్రమవుతుందన్నారు. వైద్య అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పని చేసి పిల్లల్లో న్యూమోనియా నివారణ చర్యలు చేపట్టి ఆరోగ్యవంతమైన బాల్యాన్ని అందజేసేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఎం. నారాయణరావు మాట్లాడుతూ పిసివి వ్యాక్సిన్ మూడు డోసులు షెడ్యూల్ ప్రకారం తప్పనిసరిగా పిల్లలకు వేయాలని, న్యూమోనియా నియంత్రణలో కీలకమైందని సూచించారు. సర్వే నివేదికలను సంబంధిత శాన్స్ యాప్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టీ. జగన్మోహనరావు, డా. మంతిని వినోద్ కుమార్, డా. పి. శ్రీధర్, డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి, డెమోలు యోగీశ్వరరెడ్డి, సన్యాసిరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ఫలాలు పొందాలంటే చదువు ఒక్కటే మార్గం : ఎస్సై

విశాలాంధ్ర-గంగవరం : రాజ్యాంగ ఫలాలు పొందాలంటే చదువు ఒక్కటే మార్గమని, ప్రతి ఒక్కరూ చదువు కోవాలని ఎస్సై డి. భూషణం అన్నారు. పోలీస్ శాఖ ద్వారా నిర్వహిస్తున్న పరివర్తన కార్యక్రమంలో భాగంగా ఎస్సై ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆధునిక, సాంకేతిక వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ పంటలను పండించాలన్నారు. భూములు ఉండి ఉద్యోగాలు చేస్తున్నవారు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాల మేరకు అధిక ఆదాయం లభించే పండ్లు, కూరగాయల తోటలు పండించాలన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారు సన్మార్గంలో లేదో గమనించుకోవాలన్నారు. పిల్లలను దుర వ్యసనాలకు, మత్తు పదార్థాలకు లోను కాకుండా చూడాలన్నారు. సారవంతమైన భూములు ఉన్నప్పటికీ రైతులకు సరైన అవగాహన లేకపోవడం వల్ల అధిక ఆదాయం లభించే పంటలను సాగు చేయలేకపోతున్నారని ఆయన అన్నారు.

ఉన్నతి సర్వే చేయించుకోండి

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న ఉన్నతి సర్వేను ప్రతి ఒక్క కుటుంబం చేయించుకోవాలని ఎపిఓ కలిశెట్టి శ్రీనివాసరావు కోరారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో వంద రోజులు పని పూర్తి చేసుకున్న కుటుంబాల్లో పదవ తరగతి ఆపై చదివిన 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారిని గుర్తించడమే లక్ష్యంగా ఈ సర్వే జరుగుతుందన్నారు. వీరిని గుర్తించిన పిదప వారు ఏ ఏ రంగాల్లో ఆసక్తి చూపుతున్నారో ఆయా రంగాలలో శిక్షణ ఇస్తూ ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. అలాగే మండలంలో జాబ్ కార్డు కలిగిన కుటుంబాలపై మరో సర్వే కూడా చేస్తున్నామని తెలియజేశారు. జాబ్ కార్డులో చనిపోయిన వారు, పెళ్లి అయి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారిని గుర్తించి తొలగిస్తామన్నారు. వారి స్థానంలో ఆ ఇంట్లో జాబ్ కార్డు లేని వారికి జాబ్ కార్డులో చేరుస్తామని చెప్పారు. ఈసర్వే ఈనెల 16వ తేదీ వరకు మాత్రమే జరుగుతుందన్నారు. మండలంలో 16,063 జాబ్ కార్డులు ఉండగా 13,863 జాబ్ కార్డుదారులు పనికొచ్చిన కుటుంబాలు ఉన్నాయన్నారు. ఇలా మార్పులు చేర్పులు చేసిన జాబితాను 16 నుండి 18 తేదీల్లో సచివాలయ కేంద్రంలో ప్రదర్శిస్తామన్నారు. దీనిపై ఈనెల 20వ తేదీన గ్రామసభలు జరుగుతాయన్నారు.

టిడిపి రాష్ట్ర అధ్యక్షులుని మర్యాదపూర్వక కలిసిన 'కిడారి'

విశాలాంధ్ర-అనంతగిరి : రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, టిడిపి రాష్ట్ర అధ్యక్షులుని మర్యాదపూర్వక కలిసిన నూతన జీసిసి చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వం నియమించబడిన గిరిజన కోఆపరేటివ్ ఆపరేషన్ చైర్మన్ నియమితులైన కిడారి శ్రావణ్‌కుమార్ బుధవారం విజయవాడలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ శాఖమాత్యులు గుమ్మడి సంధ్యారాణి, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొక్కే, ఇచ్చి దుస్సాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని, జీసీసీని ప్రగతి పథంలో నడిపిస్తానని, గిరిజనులకు మరింత అండగా ఉంటానని, గిరిజనులకు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తానని జీసీసీ ఉత్పతులు అన్ని వర్గాలకు చేరువ చేయడానికి నా వంతు కృషి చేస్తానని, రాష్ట్రంలో 26 జిల్లాలకు జీసీసీ ముడి సరుకులు ఉత్పత్తి చేయడానికి, జీసీసీ అభివృద్ధి బాటలో నడిపించడానికి నా వంతు కృషి చేస్తానానీ స్పష్టం చేశారు.

అందరి సహకారంతో స్వచ్ఛ సుందర పార్వతీపురం కల సాకారం

- వ్యక్తిగత పరిశుభ్రతతోనే మార్పు సాధ్యం
- అవగాహన సదస్సులో పిలుపునిచ్చిన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/బెలగాం : పట్టణంలోని ప్రతి ఒక్కరి సహకారంతో స్వచ్ఛ సుందర పార్వతీపురం కల సాకారం అవుతుందని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతతోనే మార్పు సాధ్యమౌతుందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం ఉదయం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని మృత్యుంజయ ఆడిటోరియంలో స్వచ్ఛ సుందర పార్వతీపురంపై అవగాహన సదస్సు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మలేరియా, ఫైలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులు జిల్లాలో ఎక్కువగా ప్రబలుతున్నాయని, ఇందుకు అపారిశుద్ధ్యమే కారణమని అన్నారు. తద్వారా దోమలు పెరిగేందుకు అవకాశం ఉందని చెప్పారు. వీటిని నిర్మూలనకు పారిశుద్ధ్య మాసోత్సవాలతో పాటు అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. దోమల నిర్మూలనకు చర్యలను తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వంతో పాటు ప్రజలు సహకరిస్తేనే స్వచ్ఛ సుందరంగా పట్టణం మార్పు రాగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పట్టణానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, దాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని గుర్తుచేశారు. స్వచ్ఛ సుందర పార్వతీపురంగా తీర్చిదిద్దే లక్ష్య సాధనలో జట్టు ఆశ్రమం అందిస్తున్న సేవలు తమ భావాలకు అనుగుణంగా ఉన్నాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. జట్టుతో పాటు లయన్స్, రోటరీ, సత్యసాయి, ఇతర స్వచ్ఛంద సంస్థలు చాలా జిల్లాలో ఉన్నాయని అన్నారు. నిబద్ధతతో పనిచేసే అధికారులు, స్వచ్ఛ ప్రేమికులు కూడా ఉన్నారని, వీరందరి సహకారం, భాగస్వామ్యంతో స్వచ్ఛ సుందర పార్వతీపురం కలను నిజం చేయవచ్చని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రకృతిలో వ్యర్థ పదార్థం అనేది ఏదీ ఉండబోదని, సరైన రీతిలో ఉపయోగించుకోవడం ద్వారా సంపదను సృష్టించవచ్చని అన్నారు. తద్వారా భవిష్యత్తులో చెత్త, వ్యర్థాలు వంటి మాటలు వినబడవని అభిప్రాయపడ్డారు. ప్లాస్టిక్, పునర్వినియమయ (రిసైక్లింగ్) వస్తువులతో అనారోగ్యాలకు గురవుతున్నామని, వాటికి స్వస్తి పలకాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో స్వచ్ఛ అభియాన్, స్వచ్ఛ సంకల్ప్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నప్పటికీ కొన్ని గ్రామాల్లో బహిరంగ మల విసర్జన కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని చెప్పారు. అందరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని, తమ ఇంట్లో, వీధిలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే తద్వారా మార్పు అనేది సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. అందరూ చేతులు కలిపితే స్వచ్ఛ సుందర పార్వతీపురం కల సాకారం చేయవచ్చని కలెక్టర్ వివరించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఐటిడిఎ పిఓ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ స్వచ్ఛ సుందర పార్వతీపురం తీర్చిదిద్దేందుకు జిల్లా కలెక్టర్ తీవ్ర కృషి చేస్తున్నారని, ఇందులో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. స్వచ్ఛత దిశగా స్వచ్ఛంధ్రా కార్పొరేషన్ సహకరిస్తుందని, దీనిలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఎన్జిఓలు, వివిధ సంస్థలు, సంఘాలు, ప్రజలు ముందుకు అడుగులు వేయాలని, అప్పుడే ఇది సాధ్యపడుతుందని వివరించారు.

జట్టు ఆశ్రమం వ్యవస్థాపకులు వెలిగొండ్ల పద్మజమ్మ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు ఈ వారసత్వాన్ని ఇవ్వకుండా స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారం ఇచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేసి, స్వచ్ఛ సుందర పార్వతీపురంలో భాగస్వాములు అవుదామని పిలుపునిచ్చారు.

ఇండియన్ గ్రీన్ సర్వీస్ (ఐజిఎస్) లో సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, కన్సల్టెంట్ సి. శ్రీనివాసన్ "గార్బేజ్ టు గోల్డ్" పై అవగాహన కల్పించారు. వ్యర్థాలను సేంద్రీయ, అకర్బన భాగాలుగా విభజించడం దేశం చెత్త సమస్యను పరిష్కరించడంలో సహాయ పడుతుందన్నారు. సేంద్రీయ వ్యర్థాలను కంపోస్ట్ కోసం ఉపయోగించవచ్చని, అకర్బన వ్యర్థాలను రీసైకిల్ చేసి ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ప్రణాళికాబద్ధమైన వ్యర్థాల నిర్వహణతో సంపదను సృష్టించవచ్చన్నారు. మునిసిపాలిటీలు చెత్తను రీసైక్లింగ్ చేయడం, తిరిగి ఉపయోగించడం ద్వారా డబ్బు సంపాదించవచ్చని, బెంగళూరులో చెత్త నుంచి ఏడాదికి రూ.1,500 కోట్ల ఆదాయం కార్పొరేషన్ ఆర్జిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రకృతిని అనుసరించాలని పొడి చెత్తను కాల్చడం వల్ల వాయు కాలుష్యం ఏర్పడుతుందన్నారు. అదే వ్యర్థాలను కంపోస్ట్‌గా మార్చవచ్చని, తద్వారా ఆదాయం సమకూరుతుందని వివరించారు. ఈ సదస్సులో జిల్లా అధికారులు, ఎన్జిఓలు, వివిధ సంస్థలు, సంఘాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు సమస్యలపై ఈనెల 22న ఆందోళనలు

సిపిఐ పార్టీ మండల కార్యదర్శి 'ఇరవాడ దేముడు'

విశాలాంధ్ర-కొయ్యూరు : పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల చొప్పున మంజూరు చేయాలని ఈ నెల 22న గ్రామ సచివాలయం వద్ద ఆందోళనలు చేపట్టనున్నట్లు భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి ఇరవాడ దేముడు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయములో గ్రామాల్లో పేదలకు ఒకటిన్నర సెంట్లు పట్టణాల్లో ఒక చెట్టు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు ఆ ఇళ్ల స్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాసయోగ్యం కానీ ప్రాంతాలలో కేటాయించడంతో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపెట్టలేదన్నారు ప్రభుత్వం ఇచ్చే సెంట్ ఉన్నారా సెంటు నివాసానికి ఏమాత్రం సరిపోవని భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతర చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్లిందని అన్నారు అంతేకాకుండా 32 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాలు పట్ల చూపలేదు అన్నారు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం 1,80,000 మాత్రమే ప్రకటించారని ఆ నిధులతో ఇంటి పునాదులే పూర్తి అవ్వదని పేదలు ఇంటి నిర్మాణం చేపట్టలేదు అన్నారు. దీంతో ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాలు నిరుపయోగంగా మారాయని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో గండి చెట్లు చొప్పున ఇళ్ల స్థలాలు హామీ ఇచ్చారన్నారు ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం జరిగిందన్నారు కానీ సిమెంటు ఇసుక కంకర ఇనుము వంటి సామాగ్రితరులు పెరిగిన రీత్యా ఐదు లక్షల కు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలన్నారు పేదల ఇల్లు నిర్మాణానికి సిమెంటు ఇసుక ఇనుము ఇటుకు ప్రభుత్వమే ఉచితంగా సర్ఫేర్ చేయాలన్నారు ఇళ్ల స్థలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వము పట్టణాల్లో గ్రామాల్లో నిరుపయోగంగా గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించాలని వైసీపీ ప్రభుత్వం హాయంలో ఏర్పాటు చేసిన లేవాట్లు మార్చి పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాలు రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించి రోడ్లు విద్యుత్తు త్రాగునీరు డ్రైనేజీ పారుదల వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు దీనిలో భాగంగానే ఈ నెల 22న అన్ని గ్రామ సచివాలయం ఆందోళనలు చేపట్టడం జరుగుతుందని అర్హులైన లబ్ధిదారులందరూ వ్యక్తిగతంగా అర్జీలను తీసుకురావాలని దేవుడు సూచించారు.

పక్కాగా పిజిఆర్ఎస్ పర్యవేక్షణ

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో అందిన ప్రతి అర్జీని పక్కాగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక, గృహ నిర్మాణ సంస్థ ప్రగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మంగళ వారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పిజిఆర్ఎస్ లో అందిన ప్రతి అర్జి సంబంధిత శాఖ క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని తద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. అర్జి సక్రమంగా పరిశీలించకుండా సరైన సమాచారం ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గృహ నిర్మాణంకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. గతంలో గృహ నిర్మాణ పథకం క్రింద మంజూరు చేసిన గృహాల గడువు త్వరలో ముగుస్తుందన్నారు. లబ్ధిదారులు త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. పథకం పూర్తి తరువాత రద్దు అయ్యే అవకాశాలు ఉన్నాయని సూచించారు. ఫ్లాగ్ డే స్టిక్కర్‌లను కొనుగోలు చేసి సహకారం అందించాలన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మార్పులు చెప్పాలి : శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల పరిశీలన చేసి చేర్పులు మార్పులు తెలియజేయాలన్నారు. నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలలో నియమితులైన అధికారులు, సిబ్బందికి ఈనెల 14వ తేదీన శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటరు జాబితా ఇప్పటికే పంపించడం జరిగిందని చెప్పారు.

ఉచిత ఇసుకకు నమోదు చేసుకోవాలి : స్థానిక అవసరాలకు ఉచిత ఇసుక పొందుటకు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. నమోదు చేసుకోవడం వలన ఉచిత ఇసుక అనుమతి పత్రం లభిస్తుందని తెలిపారు. స్థానిక ప్రభుత్వ అవసరాలకు, ఇంజినీరింగ్ అవసరాలకు వినియోగించుకోవచ్చని అన్నారు. స్వంతంగా అన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని లేదా డిజిటల్ సహాయకుని సహాయం పొందవచ్చని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎస్-ఎస్ శోభిక, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, జిల్లా ఆర్.డబ్ల్యుఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జి. రవి, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి కరుణాకర్, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఎస్. కృష్ణ, విద్యాశాఖ ఎడి ఎం.ఇ రమాజ్యోతి, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్టు డైరెక్టర్ వై. సత్యం నాయుడు, ఎపి ఇపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజనీర్ చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం జీవో నెంబర్-3పై స్పష్టత ఇవ్వాలి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : ప్రభుత్వం జీవో నెంబర్ 3పై స్పష్టత ఇవ్వాలని ఆదివాసి నిరుద్యోగ సభ్యులు సోడి చందు అన్నారు. మండలంలోని తెల్లవారిగూడెం గ్రామ ప్రజలు, నిరుద్యోగులతో జీవో నెంబర్ 3 పై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 3 రద్దు కావడంవల్ల ఏజెన్సీ ప్రాంతంలో చదువుకున్న ఆదివాసి యువతీ యువకుల భవితవ్యం చిన్నాభిన్నమవు తుందని. ఎన్నికల సందర్భంగా అరకు బహిరంగ సభలో సీఎం చంద్రబాబునాయుడు జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేస్తానని చెప్పిన హామీని గాలికి వదిలేసి మౌనం వహించడం సరికాదు అన్నారు .ఇప్పటివరకు ఆదివాసీ నిరుద్యోగులు ప్రతి ఒక్క ఆదివాసి ఎమ్మెల్యేకి, గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి, ప్రతి ఐటీడీఏ పిఓకి, అలానే కలెక్టర్‌కి ఈవిషయాన్ని తెలియజేసి ఉన్నామనీ ఇప్పటివరకు ప్రభుత్వం దీనిపై స్పష్టత ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. ఆదివాసీల ఓట్లతో గద్దెనెక్కిన ఎమ్మెల్యేలు ఆదివాసి హక్కులపై గళం విప్పట్లేదని ఆదివాసి సమాజమంతా భవిష్యత్తులో ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఇలా గిరిజన హక్కులు ఒక్కొక్కటి కాల రాసుకుంటూ పోతే భవిష్యత్తులో ఆదివాసి సమాజమే ప్రశ్నార్థకంగా మారుతుందని ఆదివాసీల గురించి ఆనాడు ఈ ప్రాంతంలో ఆదివాసీలు ఉండేవారని పుస్తకంలో చదువుకునే రోజులు వస్తాయని ఆదివాసి హక్కులను కాల రాయాలని చూస్తున్న ఎవరినైనా ఆదివాసి సమాజమంతా ఏకమై వ్యతిరేకించాలని ఆదివాసీల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జరుగుతున్నటువంటి అసెంబ్లీ సమావేశాల్లో జీవో నెంబర్ 3 పునరుద్ధరణ పై స్పష్టత ఇవ్వాలని లేనిపక్షంలో భవిష్యత్తులో ఏజెన్సీ ప్రాంత ఎంపీ ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడిస్తామని. అవసరమైతే అసెంబ్లీ నైనా ముట్టడించడానికి ఆదివాసి సమాజాన్ని మేల్కొల్పడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. 5వ షెడ్యూల్ ఏరియాలో గిరిజన ప్రజలకు 6% రిజర్వేషన్ కల్పించి మా ప్రభుత్వం గిరిజనులకు పెద్దపీట వేస్తుందని చెప్పుకోవడం హా స్యాస్పదంగా ఉందని అన్నారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేయకుండా ఆదివాసీల జేపీసీ నిరుద్యోగ ఉద్యోగాలు ఆదివాసులకు కల్పించడం సాధ్యం కాదని, వెంటనే ప్రభుత్వం ఆలోచన చేసి జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలని, ప్రభుత్వం ప్రకటించే మెగాడీఎస్సీలో కచ్చితంగా ఏజెన్సీ పోస్టులు ఏజెన్సీ అభ్యర్థులతోనే భర్తీ చేయాలని. ఏజెన్సీ డీఎస్సీ ప్రకటించాలని, ఆదివాసి చట్టాలు పటిష్టంగా అమలుచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేనిచో భవిష్యత్తు ఉద్యమాలకు ఆదివాసీ సమాజమంతా సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంధం. రాజు, పులి. అశోక్, ముత్యాల. రెడ్డి, విశ్వంత్ కుమార్, తెలవారిగూడెం గ్రామ యువత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భవన నిర్మాణానికి గ్రహణం

- అసంపూర్తిగా దర్శనమిస్తున్న పాఠశాల భవనం
- భవనం లేక ఇబ్బంది పడుతున్న పులిగొంది విద్యార్థులు
- చందాలు వేసుకుని తాత్కాలిక రేకుల షెడ్ నిర్మించిన స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు

విశాలాంధ్ర-చింతపల్లి : మంచి సమాజం ఏర్పడాలంటే విద్యతోనే అది సాధ్యమని ప్రసంగించే పాలకులు, అధికారులు మన్యంలో విద్యను అభ్యసించే విద్యార్థులకు భవనం నిర్మించే విషయంలో ఉదాసీన వైఖరి అవలంబించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని పులి గొంది గ్రామస్తులు అంటున్నారు. కిటుముల పంచాయతీలోని మారుమూల గ్రామమైన పులి గొంది గ్రామంలో 53 మంది విద్యార్థులతో సహా ఉపాధ్యాయుడు ఉన్నప్పటికీ ఆ గ్రామంలో నేటికీ పాఠశాల భవనం లేకపోవడం శోచనీయం. గతంలో గ్రామంలోని పూరిగుడిసెలో పాఠశాలను నిర్వహించేవారు. స్థానిక సర్పంచ్ గేమ్మెల రమణమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు వనుము పద్మలు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంతో పాఠశాలకు భవనం మంజూరు అయినప్పటికీ పూర్తిస్థాయిలో నిర్మాణం జరగకపోగా అర్థంతరంగా నిలిచిపోయింది. పూరి గుడిసెలో నిర్వహిస్తున్న పాఠశాల కాలక్రమంలో శిధిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తాయి. దీన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామస్తులు సర్పంచ్ రమణమ్మ ఎంపీటీసీ పద్మలను కలిసి సమస్యను వివరించారు. స్పందించిన వారు చందాలు సేకరించి పాఠశాల నిర్వహణకు తాత్కాలికంగా రేకుల షెడ్ నిర్మించాలని సంకల్పించారు. ఈ విషయమై గ్రామస్తులతో చర్చించి సమిష్టి కృషితో చందాలు సేకరించి రేకుల షెడ్ నిర్మించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అర్ధాంతరంగా నిలిచిన పులిగొంది పాఠశాల నిర్మాణానికి అధికారులు చొరవ చూపాలని, ప్రభుత్వాలు మారిన గిరిజనుల తలరాతలు మారడం లేదన్నారు. గత ప్రభుత్వంలో నాడు నేడు ద్వారా సుమారు 12 లక్షలు రుపాయలు మంజూరయి, పది లక్షలకు పైగా ఖర్చు చేసిన అధికారులు పాఠశాల భవన నిర్మాణాన్ని అసంపూర్తిగా వదిలేశారు. దీంతో తమ పిల్లల భవిషత్ కోసం తపించిన తల్లిదండ్రులు సర్పంచ్, ఎంపీటీసీ లతో కలిసి చందాలు వేసుకుని తాత్కాలికంగా రేకుల షెడ్ నిర్మించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఎంపీటీసీలు అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనాన్ని, తాత్కాలికంగా నిర్మించిన రేకుల షెడ్ ను పరిశీలించారు. ఇటువంటి కార్యక్రమాలను చూసి అధికారులు సిగ్గు పడాలన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నత అధికారులు చొరవ చూపి పులిగొంది గ్రామంలో పాఠశాల భవనాన్ని పూర్తి చేసేందుకు చొరవ చూపాలని ఈ సందర్భంగా వారు కోరారు.

వసతిగృహ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: గిరిజన గర్భిణీ స్త్రీ వసతిగృహం సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు. బుధవారం గుమ్మలక్ష్మిపురం, సాలూరు గిరిజన గర్భిణీ స్త్రీల వసతి గృహం సిబ్బంది జ్యోతి, త్రివేణి, రాములమ్మ, నాగమని, సంతోషి, రమణమ్మ తదితరులతో కలిసి పార్వతీపురం ఐటీడిఏ, పీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఉద్యోగాలకు ప్రభుత్వం పోస్టులు మంజూరు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అలాగే సీ.ఎఫ్ ఎం.ఎస్‌లో బకాయి ఉన్న 12నెలల జీతాలు, గతంలో బకాయిపడ్డ 21 నెలల సంబంధించిన సగం జీతాలు ఇవ్వటానికి చర్యలు తీసుకోవాలని పీఓను కోరారు. పీఓ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎఫ్ నాయకులు పాలవలస భగవాన్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

విశాలాంధ్ర-గంగవరం : మండలంలోని బాలికల, బాలురుల ఆశ్రమ పాఠశాలలను గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఏ.విజయ శాంతి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రికార్డులను, టీచర్స్ లెసన్ ప్లాన్స్‌ను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల నైపుణ్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయు లతో సమావేశం ఏర్పాటు చేసి మెనూ ప్రకారమే విద్యార్థులకు ఆహారం అందించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు సమయపాలన కచ్చితంగా పాటించాలని అన్నారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ, ఆర్ వరలక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను సిడిపిఓ తనిఖీ

విశాలాంధ్ర-కొయ్యూరు : గాదిగుమ్మి, పెద్దమాకవరం, చుట్టు బంధ అంగన్వాడీ కేంద్రాలను సిడిపిఓ పి.విజయ్‌కుమారి తనిఖీ చేయగా మండలంలోని మారుమూల ప్రాంతాలైన టీటోరాల వీధి, ఆర్. దొడ్డరాం కేంద్రాలను సూపర్వైజర్ కనకమహాలక్ష్మి తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో వర్కర్లు హెల్పర్లు ప్రత్యేక దృష్టి సారించి స్థానికుల సహాయంతో కిచెన్ గార్డెన్‌లను విధిగా ఏర్పరచుకోవాలని తద్వారా గర్భిణీలకు, బాలింతలకు, పౌష్టికాహారం లేబ్యమవుతుందని సిడిపిఓ పి. విజయకుమారి తెలిపారు. అలాగే పెదనాపురం కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు టేక్ హెూమ్ రేషన్ సిడిపిఓ చేతులమీదుగా అందించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల నుండి సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.

జల ఉత్సవ కార్యక్రమంపై శిక్షణ

విశాలాంధ్ర-జీకే వీధి : మండల కేంద్రంలో జల ఉత్సవ కార్యక్రమం లో భాగంగా మండల ఎంపీపీ బోయని కుమారి ఆధ్వర్యంలో ఎంపీడీవో, ఈ ఓ పి ఆర్ డి, ఎంపీటీసీలు సర్పంచులు ,వెలుగు వి ఏవోలు , ఆర్ డబ్ల్యు జె ఈ తదితరులు భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లోని నీటి వనరులు శుద్ధి చేయుట నీటిని పరీక్షించుట పై ఎంపీటీసీలకు సర్పంచ్లకు ఆర్ డబ్ల్యు జె ఈ కళ్యాణ్ అధ్యక్షతన శిక్షణ ఇవ్వడం జరిగింది. పంచాయతీ కార్యదర్శులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు వారి గ్రామాల్లో యాక్టివిటీలో భాగంగా నీటి వృధాగా పోయే బోర్ల మరమ్మతులను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో ఇమ్మానుయేల్, ఆర్ డబ్ల్యు జె ఈ కళ్యాణ్, ఎంపీటీసీలు ,సర్పంచులు పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలన అందరి బాధ్యత

విశాలాంధ్ర-గంగవరం : సమాజంలో గంజాయి పరమేశ్వరరావు అన్నారు.స్థానిక వెలుగు కార్యాలయంలోగంజాయి నిర్మూలన, జల ఉత్సవ్కార్యక్రమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతిఒక్క కుటుంబానికి సురక్షితమైన త్రాగునీరు అందించడమే జల ఉత్సవ్ కార్యక్రమం ఉద్దేశం అని అన్నారు. ఇందుకోసం ప్రతి గ్రామంలో వాటర్ శాంపుల్స్ పరీక్షించడం జరుగుతుందని అన్నారు. మంచి సమాజం కోసం గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అరికట్టాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. ఆర్‌డబ్ల్యూఎఈ శ్రీనివాసరావు, వెలుగు ఏ పి ఎం షణ్ముఖేశ్వరరావు, స్త్రీనిదిమేనేజర్ ప్రవీణ్ కుమార్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సతీష్,ఏ వై ఏ బి కెమిస్ట్ రమేష్, మైక్రో బయాలజీ శ్రీలత, సీసీలు శ్రీనువసరావు, అప్పారావు, సుశీల, గణపతి, మోహనలక్ష్, రత్నకుమారి, ప్రకాష్, గంగారత్నం గ్రూప్ సభ్యులు, విఓఓటీలు పాల్గొన్నారు.

నిర్వాశితులకి న్యాయం చేయండి

విశాలాంధ్ర-కూనవరం : సిపిఎం పట్టణ శాఖ సమావేశం నోముల సత్యనారాయణ అధ్యక్షతన కూనవరంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి కొండ ఈశ్వర్లు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ కోసం సర్వం త్యాగం చేస్తున్న ముంపు మండలాల ప్రజలకు న్యాయం జరిగేలా ప్యాకేజీ ఇప్పించాలని కోరారు. ఇక్కడున్న ప్రజలకు త్యాగధనులు అనే బిరుదులు కాదని, ఇవ్వాల్సింది పోలవరం నిర్వాసితులైన ప్రజలకు నేడు ఇస్తున్న గృహ ప్యాకేజీ ఒకటికి నాలుగు రెట్లు అదనంగా ఇవ్వవలసిన అవసరం ఈప్రభుత్వానికి ఉందని అన్నారు.ప్రతి నిర్వాసిత గృహయజమానికి న్యాయబద్ధమైన ప్యాకేజీ అందించాలని దీంతో పాటు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పునరావాసం తక్షణమే కల్పించాలని కోరారు. ఈ సమావేశం లో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు మండల కార్యదర్శి పాయం సీతా రామయ్య, తలగాని నాగరాజు, తాళ్లూరి శ్రీనివాసరావు, గడ్డిపాటి షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారికి ఇరువైపుల ఆక్రమణలు తొలగించాలి

తహసీల్దార్

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : జాతీయ రహదారి 516కి ఇరువైపులా 1మీటర్ మేర ఆక్రమణలు తక్షణమే తొలగించాలంటూ రెవెన్యూ సిబ్బంది బుధవారం రోడ్డుకిరువైపుల ఉన్న దుకాణదారులకు, ఇంటి యజమానులకు తెలియజేసారు. సబ్ కలెక్టర్ కల్పశ్రీ ఆదేశాల మేరకు అందరికి సమాచారం ఇస్తున్నట్లు ఆర్ఐ చెల్లయమ్మ తెలిపారు. రేపు సాయంత్రంలోగా స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించకపోతే జాతీయ రహదారి సిబ్బంది మరుసటిరోజు జేసిబితో ఆక్రమణలు తొలగిస్తారని తెలిపారు,ఈ కార్యక్రమంలో వీఆర్వో సూర్యకాంతం హైవే సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గమ్మ విగ్రహ ప్రతిష్టాపన

విశాలాంధ్ర-వై.రామవరం : వై.రామవరంలో రజకుల వీధిలోని కనకదుర్గమ్మ గుడిలో బుధవారం అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. వేదపండితులతో శాస్త్రోక్తంగా అమ్మవారి విగ్రహాన్ని ప్రాణ ప్రతిష్ట జరిపారు. గుడి కమిటి నిర్వాహకులు, భక్తులు పూజలలో పాల్గొన్నారు. అనంతరం భవాని, అయ్యప్ప భక్తులకు, స్థానికులకు అన్న ప్రసాదాలు అందజేశారు.

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-కొమరాడ : నేటి నుండి 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నేటి నుండి ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు శాఖ గ్రంథాలయం 57వ వారోత్సవాలు ప్రారంభ మవుతున్నాయని కొమరాడ శాఖ గ్రంథాలయం అధికారి ధర్మారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది నవంబరు 14 నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయం వారోత్సవాలు నిర్వహిస్తున్నామని నేడు బాలల దినోత్సవం సందర్భంగా గంధాలయం వారోత్సవాలు నిర్వహిస్తున్నామని కావున విద్యార్థులు చుట్టుపక్కల ఉన్నావ్ చదువుతున్న యువత యువకులు శాఖ గ్రంథాలయంకి తప్పనిసరిగా హాజరు అవ్వాలని ఆయన కోరారు.

ఐటీడీఏ పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించండి

ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి బాలయ్య

విశాలాంధ్ర-చింతపల్లి : గడచిన రెండేళ్లుగా ఐటీడీఏ పాలకమండలి సమావేశం నిర్వహించకపోవడం వలన మండలంలో పలు సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ మన్య ప్రాంతంలో సమస్యల పరిష్కారానికి ఏర్పడిన ఐటీడీఏలో గడచిన రెండేళ్లుగా పాలకవర్గ సమావేశాలు జరగకపోవడం వలన మన్య ప్రాంతంలో అనేక సమస్యలు పేరుకుపోయాయన్నారు. అదే క్రమంలో అభివృద్ధి పనులు కుంటుపడ్డా యన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని పాడేరు ఐటీడీఏ అధికారులు పాలకమండలి సమావేశాన్ని వీలైనంత త్వరగా నిర్వహించాలని వారు కోరారు.

పాఠశాలకు నిధులు ఉన్నా... నిర్మాణం సున్నా...

చాలీచాలని పాఠశాల భావనాలతో గిరి విద్యార్థులు ఇక్కట్లు

విశాలాంధ్ర-డుంబ్రిగూడ: ప్రాథమిక పాఠశాలలో విద్యని అభ్యసించే విద్యార్థిని,విద్యార్థులకు సౌకర్యాల కల్పనలో భాగంగా అదనంగా పాఠశాల భవన నిర్మాణాలు చేపట్టి విద్యార్థులకు కూర్చొని విద్యాభ్యాసం పొందడానికి వెసులుబాటు కల్పించడానికి ప్రభుత్వ యంత్రాంగం పాఠశాల అదనపు భవనాలు నిర్మాణాలు చేపట్టాలని నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ ప్రభుత్వ ఆశయ కార్యాచరణ దాల్చకపోవడం గిరి విద్యార్థులకు సౌకర్యాల కల్పన శాపంగానే మారుతుంది అనడంలో అతిశయోక్తి కాదు. ఇందుకు నిదర్శనం డుంబ్రిగూడ మండల కేంద్రానికి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న పోతంగి పంచాయతీ హెడ్ క్వార్టర్లో నున్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలేనని చెప్పవచ్చు. ఆ పాఠశాలకు గతంలో నాడు నేడు పథకం ద్వారా నిధులు మంజూరు అయినప్పటికీ పాఠశాల మరమ్మత్తులు గాని అదనపు పాఠశాల భవన నిర్మాణాలు గానీ జరిగిన దాఖలాలు లేవని ఆ గ్రామ గిరిజనులు అంటున్నారు. దీనికి తోడుగా గతంలో ఆ పాఠశాలకు అదనంగా" ఆనందలహరి అభ్యసన "భవనం కూడా ఏర్పాటు చేసి ఉన్నారు. కొత్త మెరుగుల కొరకు పాఠశాలకు నిధులు మంజూరు అయినప్పటికీ పాఠశాల నిర్వాహకులు ఆయా నిధులతో ఏ టువంటి అభివృద్ధి పనులు ఎందుకు చేయించలేదో అర్థం కావడంలేదని ఆ గ్రామ గిరిజనులు చెపుతున్నారు. ప్రతి గ్రామపంచాయతీలో నాడు నేడు ద్వారా మంజూరైన నిధులతో పాఠశాలలను ఆహ్లాదంగా విద్యార్థులకు ఆటపాటలకు అనువుగా తీర్చిదిద్దినప్పుడు తమ గ్రామంలో నాడు నేడు ద్వారా పాఠశాలకు నిధులు మంజూరు అయిన ఆయా నిధులను ఎందుకు పాఠశాల నిర్వాహకులు ఉపయోగించలేదో తెలియడం లేదని ఆ గ్రామ గిరిజనులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికార యంత్రాంగం స్పందించి తమ గ్రామ పాఠశాలకు మంజూరైన నిధులతో విద్యార్థి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ గిరిజనులు కోరుతున్నారు.

అప్రమత్తంగా ఉందాం... ప్రమాదాలను నివారిద్దాం...

జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోబిక

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : వాహనం నడిపేటపుడు అప్రమత్తంగా ఉండాలని, తద్వారా ప్రమాదాలు నివారించవచ్చని జాయింట్ కలెక్టర్ ఎస్-ఎస్ శోబిక అన్నారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద యువజన సర్వీసులు, రవాణా శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ర్యాలీని జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్రమత్తత ప్రమాదాలు నివారణకు కీలకమన్నారు. కుటుంబాలను గుర్తుంచుకుని వాహనాలను నడపాలని ఆమె కోరారు. కుటుంబ యజమానికి ప్రమాదవశాత్తూ ఏమి జరిగినా కుటుంబం చిన్నాభిన్నం అవుతుందని పేర్కొన్నారు. కుటుంబంలోని ఒక వ్యక్తిని కోల్పోయినా కుటుంబానికి తీవ్ర ఆవేదన మిగులుతుందని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ విధిగా ధరించాలని ఆమె సూచించారు. హెల్మెట్ ధారణ సొంత ప్రాణాలు రక్షణకు ఎంతో సహాయకారిగా ఉంటుందని గుర్తించాలని ఆమె చెప్పారు. రహదారి నియమాలు పాటించాలని, గ్రామాల మధ్య, మలుపులు, గుట్టలు ఎక్కే సమయంలో నెమ్మదిగా వెళ్లాలని ఆమె పేర్కొన్నారు. రహదారి ప్రమాదాలపై అవగాహనకు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రవాణా శాఖ సిబ్బంది సహకారంతో 14వ తేది వరకు జిల్లాలో సాలూరు, పాలకొండ, పార్వతీపురం, కురుపాం శాసనసభ నియోజక వర్గాల పరిధిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదాల నిర్వహణలో భాగంగా శిరస్త్రాణం అవశ్యకత తెలియజేస్తూ స్థానిక ప్రజలకు, యువతకు అవగాహన ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలను వివిధ ప్రదేశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సాలూరు, పార్వతీపురం, పాలకొండ నియోజక వర్గాలలో అవగాహన కార్యక్రమాలు పూర్తయ్యాయని, గురువారం కురుపాం మండలం గొటివాడ గ్రామంలో ఉదయం 10 గంటలకు రహదారి ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో యువజన సర్వీసులు శాఖ అధికారి బి. రామగోపాల్, ఇన్చార్జ్ జిల్లా రవాణా అధికారి ఎం. శశి కుమార్, నీడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వేణు గోపాల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

14 నుండి సహకార వారోత్సవాలు

విశాలాంధ్ర-పార్వతీపురం : సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన, మెరుగైన ప్రపంచ నిర్మాణంలో సహకార సంస్థల పాత్ర కీలకమని కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. సహకార వారోత్సవాలు సంఘాల బలోపేతానికి దోహదపడుతుందని పేర్కొంటూ ఈనెల 14వ తేదీ నుండి నిర్వహించనున్న సహకార వారోత్సవాలను విజయవంతం చేసేందుకు కృషిచేయాలని తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించనున్న 71వ అఖిల భారత సహకార వారోత్సవాలకు సంబంధించిన ప్రచార గోడ పత్రికను జిల్లా కలెక్టర్ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు సహకార సంఘాలు ఎంతో దోహదపడతా యన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకార్ సే సమృద్ధి యోజన ద్వారా ఇప్పటికే పలు కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రధానమంత్రి జన ఔషధి ద్వారా జిల్లాలో జనరిక్ మందుల కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. మూడు పెట్రోల్ బంకుల నిర్వహణను సహకార సంఘాలకు అప్పగించడంతో పాటు గిడ్డంగుల నిర్వహణ జరిగిందని ఆయన చెప్పారు. సహకార సంఘాల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు జిల్లాలోని అన్ని సహకార సంఘాలకు సంబంధించిన డేటాను అన్‌లైన్‌లో పొందపరచడం అభినందనీయమన్నారు. వారోత్సవాలలో భాగంగా 14వ తేదీన సహకార శాఖ ద్వారా అమలు చేసే నూతన కార్యక్రమాల గురించి వివరించడం, 15వ తేదీన నూతన అవిష్కరణలు, సాంకేతికత సుపరిపాలన, 16వ తేదీన వ్యవస్థాపకత, ఉపాధి కల్పన, నైపుణాభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర, 17వ తేదీన సహకార సంస్థల వ్యాపార ప్రాయోజిత సంస్థలుగా రూపాంతరం, 18వ తేదీన సహకార సంఘాల మధ్య సహకారాన్ని పెంపొందించడం, 19వ తేదీన మహిళలు, యువత, బలహీనవర్గాలకు సహకారంలో సహకార సంఘాల పాత్ర, 20వ తేదీన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో సహకార సంఘాల పాత్ర వంటి అంశాలపై అవగాహన కల్పించి సహకార సంఘాల బలోపేతానికి కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి పి. శ్రీరామ్మూర్తి, జిల్లా ప్రణాళిక అధికారి పి.వీర్రాజు, సహకార సిబ్బంది పాల్గొన్నారు.

104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-బెలగాం : 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి 104 వైద్య సేవలను పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ ద్వారా వైద్య సేవలు అందించాలని తమ డిమాండ్లు పరిష్కరించాలని గత 16 సంవత్సరాలు నుండి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కరోనా కష్ట కాలంలో ఎన్నో ప్రకృతి విపత్తులలో కష్టపడి ఇబ్బందులు పడి ప్రజలకు మెరుగైన సేవలు అందించామని జిల్లా అధ్యక్షులు డర్రు ఆనందరావు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పార్వతీపురం రైతు బజార్ కూడలి సమీపంలో ఉన్న డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. 104 వాహనాలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించాలని, తద్వారా తక్కువ ఖర్చుతో కేవలం 50,000/- రూపాయలతో ఈ సర్వీసులను నిర్వహించవచ్చన్నారు. 104 సర్వీసులో పనిచేస్తున్న డిఎస్సీఆర్వోఆర్ (డిస్ట్రిక్ సెలెక్షన్ కమిటీ రూల్ ఆఫ్ రిజర్వేషన్) ద్వారా నియమించి సుదీర్ఘంగా సేవలందిస్తున్న 326 మంది సీనియర్ డ్రైవర్లను ఇతర వైద్య శాఖలలో కాంట్రాక్టు పద్ధతిలో నియమించాలని, 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలన్నారు. 2020సం.లో విధుల్లో చేరిన డ్రైవర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగులకు భద్రత కల్పించి జీవో నెంబర్ 7 ప్రకారం వేతనాలు చెల్లించాలని, అరబిందో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించి ఇవ్వకుండా ఉన్న ఇంక్రిమెంట్లు ఎరియర్ల రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాకు రావాల్సిన పిఎఫ్ %ఌ% ఈఎస్ఐల యాజమాన్యం వాటా యాజమాన్యమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇప్పటివరకు వసూలు చేసిన యాజమాన్యం వాటా ఇప్పించాలని, జీవో నెంబర్ 44, 59 ప్రకారం పిఎఫ్, ఈఎస్ఐ గతంలో పాత యాజమాన్యమే కట్టిందని తెలిపారు. 104 ఉద్యోగులుకు ప్రతి నెల సక్రమంగా జీతాలు చెల్లించాలని, వాహనల ఫిట్, ఇన్సూరెన్స్ వెంటనే చేయించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు మెడికల్ ఇన్సూరెన్స్ చేయించాలని, ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని 104 ఉద్యోగులకు న్యాయం చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో దుర్గాప్రసాద్ సంతోష్, శంకరావు తదితరులు ఉన్నారు.

సరిహద్దు ప్రాంతాలలో మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా

మొత్తు పదార్థాలను పసిగట్టేందుకు మ్యాక్స్ డాగ్
ఎస్పి ఎస్.వి మాధవరెడ్డి

విశాలాంధ్ర-పాచిపెంట : సరిహద్దు ప్రాంతాలలో మొత్తుపదర్థాలపై 24 గంటలు ప్రత్యేకంగా ఏర్పాటుతోపాటు మత్తు పదార్థాలను కనిపెట్టేందుకు మ్యాక్స్ డాగ్‌కు ప్రత్యేక శిక్షణ ఇచ్చి సరిహద్దు ప్రాంతాల చెక్‌పోస్టుల వద్ద మెగా పెట్టినట్లు పార్వతిపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్పీ మాధవరెడ్డి అన్నారు వార్షిక తనిఖీలలో భాగంగా బుధవారం పాచిపెంట పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. మొత్తు పదార్థాలపై అవగాహన కల్పించేందుకు సంకల్పం ప్రోగ్రాం ఏర్పాటు చేసి కాలేజీ హాస్టల్లో వద్ద అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఈ సంకల్పం ప్రోగ్రాంలో మెడికల్ సిబ్బందితోపాటు హాస్టల్లో వార్డెన్ లోతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ తో సంయుక్త ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు అలాగే రైల్వే మార్గాలలో గంజాయి తారలి పోకుండా జాయింట్ ఆపరేషన్ చేపడుతున్నట్లు తెలిపారు మత్తు పదార్థాల నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గంజాయి తరలింపు పై ఒడిస్సా పోలీసులతో కూడా మాట్లాడి డ్రోన్స్ తో సర్వే లైన్స్ నిర్వహించి మెగావటిష్టం చేస్తున్నట్లు తెలిపారు మత్తు పదార్థాలపై నార్క్ టెక్ ట్రాన్స్పోర్ట్ ఐజి ఆ కె రవికృష్ణ విశాఖపట్నం రేంజ్ పరిధిలో మత్తు పదార్థాలపై నిఘా పెట్టాలని ఆదేశించినట్లు తెలిపారు అలాగే సైబర్ నేరాలపై మరింత అప్రమత్తంగా ఉన్నట్లు తెలిపారు అన్వాంటెడ్ కాల్స్ ని వినియోగించడం ద్వారా సైబర్ నేరాలకు అధిక మంది గురవుతున్నట్లు తెలిపారు. సైబర్ నేరాలకు గురైన వారు 193 కి కాల్ చేసి వివరాలు తెలియజేయాలని కోరారు గుడ్ టచ్ బాడ్ టచ్ పై యువతలో అవగాహన కల్పిస్తున్నామని అన్నారు చాలామంది యువతీ యువకులు మైనారిటీ తీరకముందే ప్రేమ వ్యవహారాల్లో పడి పోక్షా కేసుల్లో చిక్కుకుంటున్నారని అన్నారు ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పి అంకిత సురేన్ సిఐ రామకృష్ణ పాచిపెంట ఎస్సై వెంకట సురేష్ పాల్గొన్నారు.

నిమ్మగడ్డితో అధిక లాభాలు

విశాలాంధ్ర-పాచిపెంట : రైతులు సాంప్రదాయ పంటలైన పత్తి వంటి పంటలను విడిచిపెట్టి నిమ్మ గడ్డి లాంటి పంటలను సాగు చేస్తున్నట్లయితే అధిక లాభాలు వస్తాయని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు నీలం వలస గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మాట్లాడుతూ నీటి సదుపాయం ఉంటే ఎలాంటి నేలలలో అయినా నిమ్మ గడ్డిని పెంచవచ్చని 100 ఎకరాల వరకు సాగు చేసినట్లయితే గౌరవ జిల్లా కలెక్టర్ వారు నూనె తీసే యంత్రం కూడా ఉచితంగా ఇస్తారని కాబట్టి రైతులు అందరూ ఆలోచించుకుని ఒకే ప్రాంతంలో కమ్యూనిటీ బోర్వెల్స్ తీయించుకుని నిమ్మ గడ్డి సాగు చేసుకునేటట్లు ప్రణాళికలు వేసుకోవాలని కోరారు. అంతేకాకుండా భూమిని పాడు చేసే ఎలాంటి కలుపు మందులు పంటలలో వాడరాదని దీనివలన దిగుబడి తగ్గుతుందని అన్నారు. అంతేకాకుండా భూమి కూడా పాడవుతుందని కాబట్టి సాధ్యమైనంత వరకు అంతర కృషి పవర్ విడర్ లేదా కూలీల సహాయంతో చేయించుకోవాలని కోరారు. ఏక పంటలను విడనాడి బహుళ పంటల విధానాన్ని అవలంబించాలని దీనివలన నేల మరియు నీటి వినియోగం సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. చిరుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని గులి రాగి విధానంతో దిగబడులు రెట్టింపు అవుతాయని ఏ ఇతర పంటల కంటే కూడా ఈ విధానం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చు అని తెలిపారు అనంతరం చోడి పంట మరియు వరి పంట క్షేత్రాలను సందర్శించారు ఈ కార్యక్రమంలో సర్పంచి కొర్ర బుచ్చిబాబు గ్రామ వ్యవసాయ సహాయకులు సాయి గణేష్ ప్రకృతి సేద్య సిఆర్పి సూర్యారావు మరియు ఐ సి ఆర్ పి సుకరమ్మ పాల్గొన్నారు.

వరి గిట్టుబాటు ధర లేక రైతుల ఆందోళన

విశాలాంధ్ర-దేవీపట్నం : ఖరీఫ్ సీజన్లో రైతులు కష్టంచి పండించిన వరి ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సీజన్లో ఇందుకూరుపేట పరిసర ప్రాంతాల్లో రైతులు విరివిగా వరి సాగును చేపట్టారు. ధాన్యం చేతికోచ్చే సరికి అటు కొనుగోలు లేక బయట మార్కెట్ లో సరైన గిట్టుబాటు ధర లేక కారుచౌకగా ఛేజిక్కించుకొనే దళారులకు అమ్ముకోలేక రైతులు విలవిలాడుతున్నారు. గత సంవత్సరం పచ్చి ధాన్యం క్వింటాల్ రూ. 1650ఉండగా సన్న రకం 75కేజీలు రూ. 2000 ఉండగా ఈ సంవత్సరం మామూలు రకం రూ. 1450సన్న రకం 1700వందలకు దళారులు ధర లను ప్రకటించి రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారని ఇందుకూరు పేటకు చెందిన తంతపురెడ్డి వీర రాఘవులు పాతాల సూరిబాబు మట్టా వీరబాబు కేతమళ్ళ దొరబాబు కొత్తపల్లి జయరావు తంతపు రెడ్డి నాని లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం హయాంలో రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ప్రకటించి ప్రభుత్వమే నేరుగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేది. ఈ ప్రభుత్వం ఇంతవరకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ప్రకటించక పోవటం పలు ఆరోపణలకు గురి చేస్తోందని రైతులు వాపోతున్నారు. సుమారు 1500క్వింటాళ్ళ ధాన్యం కళ్లాలపై ఉండగా వాతావరణంలోని మార్పులు చూసుకుంటూ రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని రైతులు కోరుతున్నారు.

యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-అనంతగిరి : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన యుటిఎఫ్ అనంతగిరి మండల నూతన కార్యవర్గం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల శివలింగపురం ఆవరణలో 13.11.2024న అనంతగిరి మండలం కౌన్సిల్ సమావేశంలో ఎన్నికల అధికారిగా అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి వరబారికి మహేశ్వరరావు పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి పుడిగి. దేముడు ఉమ్మడి జిల్లా పూర్వ సహాధ్యక్షులు శెట్టి రాంబాబు ఆధ్వర్యంలో నూతన సభ్యుల ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో ఏకగ్రీవంగా అనంతగిరి మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులుగా వంజల ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా నరాజి మల్లేశ్వరరావుని అనంతగిరి మండలం యుటిఎఫ్ కార్యకర్తలు ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్నికల అధికారి మహేశ్వరరావు మాట్లాడుతూ ఐక్య ఉపాధ్యాయ ప్రవేశం నియమావళిని పాటిస్తూ. మండలంలో కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధాన కార్యదర్శి బిడ్డ సింహాచలం, బిఎస్.ఎన్ ప డాల్, ఉమ్మడి జిల్లా అనంతగిరి మండల పూర్వ కార్యదర్శి కమిడి రఘు. ,మహిళా అధ్యక్షులు వివి ఉషారాణి కోశాధికారి విజయకుమార్, ఎస్ గంగరాజు, గుజ్జేల కొండబాబు, టి సుబ్బారావు, కే ప్రసాద్, జే దేముడు, జాకేరు సుధారాణి యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ రీజినల్ జోన్ చైర్మన్ దొన్నుదొరకు టిడిపి శ్రేణుల అభినందనలు

విశాలాంధ్ర-డుంబ్రిగూడ: ఇటీవల నూతనంగా విజయనగరం జిల్లా ఆర్టిసి రీజినల్ జోన్ చైర్మన్‌గా నియమితులైన టిడిపి అరకు నియోజవర్గం ఇన్చార్జి సివేరి. దొన్ను దొరకు స్థానిక టిడిపి మండల నాయకులు బి. కొమ్ములునాయుడు, కొల్లాపూటు మాజీ సర్పంచ్ గంగాధర్ లు పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి పార్టీ బలోపేతం కొరకు అహర్నిశలు శ్రమించిన దొన్ను దొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుర్తించి విజయనగరం జిల్లా ఆర్టీసీ రీజినల్ జోన్ చైర్మన్గా నియమించడం సంతోషకరమైన విషయమని వారు చెప్పారు. ఆర్టీసీ సంస్థ ఆర్థికంగా మరింత ముందుకు సాగే విధంగా అలాగే అభివృద్ధి బాటకు దో న్నుదొర కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-కురుపాం : యస్ సొసైటీ సహకారంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి విజయనగరం ఆధ్వర్యంలో గుమ్మలక్ష్మి పురం మండలం నెల్లి కిక్కువ్ గ్రామంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో మొత్తం 60 మందికి కంటి తనిఖీలు నిర్వహించగా ఇందులో 26 మందిని శస్త్ర చికిత్స నిమిత్తం విజయనగరం తీసుకుని వెళ్ళటం జరిగింది వీరికి శస్త్ర చికిత్స పూర్తి చేసి తగిన మందులు కళ్లద్దాలు ఉచితంగా ఇచ్చి మూడు రోజుల తర్వాత తిరిగి స్వస్థలాలకు తెచ్చి దిగబెట్టటం జరుగుతుందని పుష్ప గిరి %జూ=% హడ్ ఆనంద్ చిన్న కరణ్ అన్నారు. తరువాత కూడా ఫాలో అప్. ట్రీట్మెంట్ కూడా నిర్వహిస్తామని అన్నారు ఇక్కడ కంటి వైద్య శిబిరం ఏర్పాటుకు సహకరించిన యస్ సొసైటీ వారికి స్థానిక నెల్లి కిక్కువ పంచాయితీ సర్పంచ్ సోములు, స్థానిక యువజన సంఘం సభ్యులు పువ్వుల అన్ని బాబు, సోమరావు, శంకర్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాబోవు రోజులలో మారుమూల గిరిజన గ్రామాల్లో మరిన్ని శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ పుష్పగిరి ఆసుపత్రి మేనేజర్ రమాదేవి బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ భీమ శంకర్, వైద్యులు గాయత్రి, పూజిత, సిబ్బంది పాల్గొన్నారు.

సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేద్దాం : ఎంపీడీఓ రమేష్

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : సంపూర్ణ అక్షరాస్యత సాధించే దిశగా వాలంటీర్లు అందరూ స్వచ్ఛందంగా బాధ్యతతో కృషి చేయాలని ఎంపిడిఓ ఎస్. రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం, వెలుగు కార్యాలయంలో అండర్స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 1,430 మంది నిరక్షరాస్యులు ఉన్నారని వీరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దే పనిలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. నిరక్షరాస్యత వలన దేశాభివృద్ధికి తీవ్ర విఘాతం కలగడంతో పాటు వ్యక్తిగతంగా వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దీనిని రూపుమాపాలంటే ప్రతిఒక్కరూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ పర్యవేక్షకులు కె.రామారావు, వెలుగు ఎపిఎం నాగభూషణరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పల్లి రాజేశ్వరి, పావని, సిసిలు, వివోఏలు వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పలికిన పలుకులు అధికార పక్షంలోకి వచ్చాక వినిపించవేమి

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నయ్య పడాల్

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధిక ధరలపై మాట్లాడిన తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక ఆ విషయమై నోరు మెదపకపోవడంలో ఆంతర్యం ఏమిటని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. పార్టీ నాయకులతో కలిసి ధరలపై ప్రజాపోరు గోడ పత్రికను బుధవారం చింతపల్లి లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే పేదలపై ధరల భారాన్ని తగ్గిస్తామని చెప్పి, అధికారంలోకి రాగానే విపరీతమైన భారం మోపుతూన్నారని మండిపడ్డారు. నిత్యవసర సరుకులైన వంటనూనె, పప్పు ఇతర కిరాణా సరుకుల ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తుందన్నారు. పేదలకు ఆదాయం పెంచడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఆదివాసి గిరిజన రైతులు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా నిత్యవసర ధరలు పెంచడం సరైనది విధానం కాదని, ఇప్పటికే పౌష్టిక ఆహారం అందక ఆదివాసి గిరిజనులు రక్తహీనతతో జీవితాలు గడుపుతున్నారని, చిన్న చిన్న రోగాలకే ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సర్దుబాటు చార్జీలు పేరుతో విద్యుత్తు చార్జీలు 17,400 కోట్లు పెంచి పేదల నడ్డి విరవడానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని విమర్శించారు. గిరిజన యువతి, యువకులకు ఉపాధి లేకపోగా, నిరుద్యోగ సమస్య పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివాసులకు ఆదాయం వచ్చే కాఫీ, మిరియాలు అల్లం, పసుపు, పిప్పళ్లు వంటి వాణిజ్య ఉత్పత్తులకు ఏ రోజు తగిన గిట్టుబాటు ధర ప్రకటించలేదని అన్నారు. గిరిజన ఉత్పత్తులకు మద్దతు ధర ప్రకటించాలని, ఇదే ఉత్పత్తులకు చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి, నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయవచ్చని ప్రభుత్వం దగ్గర గిరిజనుల నిరుద్యోగానికి ఏరకమైన ఆలోచన లేకపోవడం దురదృష్టకరమన్నారు. గిరిజన ప్రాంతంలో గెలిచిన ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకి వెళ్లకుండా నియోజకవర్గంలో తిరుగుతాం అంటే ఓటు వేసిన గిరిజనులు చూస్తూ ఊరుకోరన్నారు. ఎక్కడకక్కడ అడ్డుకొని ప్రశ్నించాలని గిరిజనులకు ఆయన పిలుపునిచ్చారు, ఏజెన్సీలో గెలిచిన ఎమ్మెల్యేలకు పెరిగిన ధరలు కనిపించలేదా అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం పెంచిన ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు, లేదంటే ప్రజాక్షేత్రంలో దోషిగా నిలబడవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి, పాంగి ధనుంజయ్, పార్టీ నాయకులు సాగిన చిరంజీవి, మజ్జి రాంబాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.